# అన్నవరంలో ఎమ్మెల్యేలు అంజిబాబు,గంటా, మంత్రి నారాయణ, ప్రశాంత్ పూజలు





**అన్నవరం/భీమవరం,మేజర్ న్యూస్ :** అన్నవరం శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి నారాయణ పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు కుమారుడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ దంపతుల కుమార్తె అన్న ప్రసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యేలు అంజిబాబు, శ్రీనివాసరావు, మంత్రి నారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక

18వ వసంతం

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,1 ఏప్రిల్ 2025 8 పేజీలు


## విశాఖ స్టీల్ ప్లాంట్

# బలోపేతం చేసేలా కార్యాచరణ

**- సిఎం చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ చర్చలు**





**అమరావతి,మేజర్‌న్యూస్ :** వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ. రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం

- తరువాయి 2లో..



# పంట కాలవల గ్రావెల్ రోడ్లకు మహర్దశ

- రెండు గ్రామాల్లో రూ.1.15 కోట్లతో పనులకు శ్రీకారం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలతో పాటు రైతులను,వ్యవసాయ శాఖను గాలికి వదిలేసారని,ఎన్డీఏ ప్రభుత్వంలో రైతాంగానికి పూర్వ వైభవం తీసుకొస్తున్నా మని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.సోమవారం యలమంచిలి మండలం రెండు గ్రామాల్లో నాలుగు పంటకాలవ గ్రావెల్ రోడ్లకు రూ.1.15 కోట్లతో ఆడవిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి లోపల శ్మశానం దగ్గర ఫీల్డ్ బోది నెం.35 కొంతేరు చానెల్‌పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన,

- తరువాయి 2లో..

# తల్లికి వందనం ఎప్పుడో చెప్పాలి?



**పెరిగిపోయిన జూదాలు,కోడి పందాలు .. కూటమి పాలనపై ఫైర్ అయిన మాజీ ఉప ముఖ్యమంత్రి 'కొట్టు' ..**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం వైసీపీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో తల్లికి వందనం పేరుతో ఇస్తానన్న కానుకలు ఏమయ్యాయి? జూధాలు కోడిపందాలు ఎక్కువయ్యాయని ఆరోపణ చేశారు. ఇప్పటివరకు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ 6హామీలు ఉగాదినుండి ప్రారంభిసా_మని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు

- తరువాయి 2లో..

# పవిత్రతకు,త్యాగానికి,సామరస్యానికి ప్రతీక రంజాన్

- మైనార్టీల అభివృద్ధికి,సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం
- ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారథి





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా సోమవారం నూజివీడు ఈద్గా పవిత్ర ప్రాంగణానికి వెళ్లి జిల్లా మరియు నూజివీడు ముస్లింలకు మంత్రి పార్థసారథి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.సుమారు 5వేల మంది ముస్లీమ్ సోదరులను ఈద్గా నందు కలిసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముస్లీం సోదరులందరూ కలిసి ఎంతోపవిత్రతో,భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అన్నారు,నూజివీడు ఈద్గా అభివృద్ధికి త్వరలో ప్రహరీ గోడ నిర్మస్తున్నట్లు, మేరకు పూడిక చేస్తున్నట్లు మంత్రి తెలిపారు, నూజివీడు పట్టణంలో గల మసీదు అభివృద్ధికి 3 ఫేజ్ విద్యుత్ వెంటనే మంజూరు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు,మసీదు మత గురువుకు నెలసరి జీతం ప్రభుత్వం తరపున వచ్చే ప్రయత్నం చేస్తానని మంత్రి అన్నారు, ముస్లీమ్ సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు, ముస్లీమ్ సోదరులు త్యాగానికి సహాయానికి, మంచి చేయడానికి ముందు వరుసలో ఉంటారని మంత్రి అన్నారు, ముస్లీమ్ సోదరుల వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ముస్లీమ్ సోదరుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశ పెట్టిందని ముస్లీంసోదరులందరూ సద్వినియోగంచేసుకోవాలని చూసించిన మంత్రి,ముస్లీమ్ సోదరులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించి చట్టసభల్లోకి పంపివారి అభివృద్ధకి ఎంతో కృషి చేసిన పార్టీ తెలుగు దేశం,మత కలహాలు రూపు మాపి అన్నిమతాల వారు సోదర భావంతో స్వేచ్చా వాతావరణంలో జీవించేలా చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అల్లాహ్ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు, అల్లాహ్ దయ రాష్ట్ర ప్రజలందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనీ మంత్రి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ముస్లీమ్ సోదరులు,మత పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎకె స్పెషాలిటీ క్లినిక్ వారి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లిలో ఎకె స్పెషాలిటీ క్లినిక్ డయాగ్నోస్టిక్స్ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో. వైద్య సేవ అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగపడతా యన్నారు గ్రామీణ ప్రాంతాలలో క్లినిక్‌లు ఏర్పాటుచేసి పేదప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల బృందాన్ని అభినందిస్తున్నా నన్నారు ఈ వైద్య శిబిరంలో గుడివాడ రాణా సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వైద్యులు , శ్రీసాయిరత్న డెంటల్ హాస్పిటల్ వైద్యులు డా. కళాసాగర్ , డా. ఎన్ పవన్ ,డా. పి అనూష ,డా ఎల్ అమూల్య , డా. ఎస్.వి చైతన్య కృష్ణ వారి సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి , ఎన్డీఏ నాయకులు వీరంకి వెంకయ్య , కోటప్రోలు కృష్ణ , సత్యవోలు నాగలక్ష్మి , బొర్ర చలమయ్య , దావు నాగరాజు , చలసాని జగన్మోహన్రావు , కొత్తూరి విఠల్ , యర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బొలిశెట్టి రాజేష్





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణంలో మెగా క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించి బొలిశెట్టి రాజేష్ టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ టోర్నమెంటు ఓపెనింగ్ లో భాగంగా ముందుగా క్రీడాకారులకు, శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీఎల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న వారికి ముఖ్యంగా మూల స్తంభాలైన చిన్న, కరీం, సలాం, వీరికి సపోర్ట్ చేస్తున్న మిగతా వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. అదేవిధంగా యువత ఫిట్నెస్ గా ఉండటం కొరకు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతూ ముందుకు వెళ్లాలని, పిల్లలకు తల్లిదండ్రులు చిన్ననాటి నుంచి ఆటలు నేర్పించడం వల్ల చిన్నప్పటి నుంచి వారి. శరీరం దృఢంగా ఉంటుంది మంచి ఆలోచన విధానానికి. పిల్లలు తయారవుతారని దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దే పిల్లలను పెంచాలని ఇటువంటి ఆటల పోటీలకు నా వంతు మీ అందరికీ కావాల్సిన సహాయ సహకారాలు మెండుగా ఉంటాయని రాజేష్ తెలిపారు.

# భీమడోలు మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో రంజాన్ పర్వదిన కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భీమడోలులో ఈద్గా మైదానం వద్ద, పోలసానపల్లి, అంబరుపేట, పూళ్ళ, గుండుగొలను , పాతూరు, గంది వారి గూడెం ఇతర ప్రాంతాలలో మసీదులు వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముస్లింలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లికి వందనం ఎప్పుడో చెప్పాలి?

మొదటిపేజీ తరువాయి

అయినా, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అయినా ఈ 10 నెలల కాలంలో రెడ్ బుక్ పరిపాలనతో అల్లకల్లోలం చేశారు. పోలీసు వ్యవస్థను డీగ్రేడ్ చేసి పౌర హక్కులను అణచివేస్తున్నారు. ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇలాంటి వాళ్ళానా మేముఎన్నుకుంది అనిప్రజల అభిప్రాయ పడుతున్నారంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న అనుమానం ఈవీఎంలు మ్యానిపులేట్ చేసు ఉండవచ్చని, కానీ ఏదిఏమైనా ఒకసారి అధికారంలోకి వచ్చాక ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్పృహ లేదా ప్రభుత్వాన్ని కోరారు. జగన్మోహన్ రెడ్డి గత 5 ఏళ్లలో ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడు ఇదే బడ్జెట్ కదా. మరి మీరు ఎందుకు అమలు చేయట్లేదు. కరెంటు చార్జీలు తగ్గిస్తామన్నారు. ఇప్పటి వరకు ఎందుకు తగ్గించలేదో చెప్పాలి. గత ప్రభుత్వంలో మద్యం వినియోగం తగ్గింది. ఇప్పుడు మద్యం ఏరులై పారుతుంది. దాబాల్లోనే మద్యం అమ్మేస్తూ, ఎక్కడికక్కడ విచ్చలవిడిగా మద్యం అందిస్తున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఏమైపోతాయి. ఒక్క తాడేపల్లిగూడెంలోనే ఈ 10నెలలలో 12 మర్డర్లు జరిగాయి. పోలీస్ వ్యవస్థ కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. సాయంత్రం అయ్యేసరికి స్థానిక శాసనసభ్యులు మద్యం వాటాలు లెక్కలేసుకుని తీసుకునే పనిలో ఉన్నారు. గత ప్రభుత్వంలో రైతుకు అన్యాయం జరగకూడదని దళారీ వ్యవస్థ లేకుండా న్యాయం చేస్తే ప్రస్తుతం మాత్రం దళారీ వ్యవస్థ పెరిగిపోయింది. గత ఐదేళ్లలో ఎక్కడైనా ఒక పేకాట క్లబ్ నడిచిన దాఖలాలు ఉన్నాయా. ఇప్పుడు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎన్ని పేకాట క్లబ్బులు ఉన్నాయో తెలుసా అని ప్రశ్నించారు.

**జనసేనపై విమర్శలు ఎక్కుపెట్టిన కొట్టు** ..పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభలో ఏమి హామీలు ఇచ్చామని కానీ ముందు ముందు ప్రజలకి ఏమి చేస్తామో అని కానీ ఏమీ లేదు. వెంటిలేటర్ మీద ఉన్న తెలుగుదేశం పార్టీని నేనే కాపాడానని పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్తే నిజమే కదా అని టీడీపీ నాయకులు సరిపెట్టుకున్నారా. రోజుకో వేషం, రోజుకో నాటకం పవన్ కళ్యాణ్ తీరు గా ఉందని కొట్టు వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో జరిగిన వైఫల్యాలకు డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ ఎందుకు బాధ్యత తీసుకోవడంలేదనీ అంటూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, బుద్ధాని శ్రీనివాస్, ధర్మరాజు,పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేలా కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతోసమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్,జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ,ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

# పంట కాలవల గ్రావెల్ రోడ్లకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి

మేడపాడు గ్రామంలో యలమంచిలి రోడ్డులో పెంకిటిశాల వద్ద మేడపాడు బ్రాంచి చానెల్ పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన,మేడపాడు గ్రామంలో శిరగాలపల్లి రోడ్డులో ఓ. హెచ్.ఎస్.ఆర్. వద్ద మేడపాడు బ్రాంచి చానెల్ పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన,మేడపాడు గ్రామంలో దొడ్డిపట్ల రోడ్డులో పెనుమర్రు రోడ్డుకు ఎదురుగా ఇటుకుల బట్టి వద్ద మేడపాడు బ్రాంచి చానెల్ పై గ్రావెల్ రహదారులకు మొత్తం నాలుగు పనులకు భూమి పూజలు, శంఖుస్థాపన శిలాఫలకాలను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. పాలకొల్లు నియోజకవర్గంలో పంటల కాలువల 100 గ్రావెల్‌రోడ్ల నిర్మాణాలకు శ్రీకారంచుట్టి,లాభసాటి వ్యవసాయాన్ని రైతులుకి అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకుని,వారి ఉద్యోగాలకు భద్రత,భరోసా కల్పించారని అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20 వేలు అందజేయనున్నారని అన్నారు. చంద్రబాబు సమాజంలో మార్పు,పేదరిక నిర్మూలన కోసమే పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి సహకారాలు అందించాలని మంత్రి రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,నీటిపారుదల శాఖ ఇఇ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు,డిఇ సి.హెచ్.వెంకట నారాయణ, ఇంచార్జి తహశీల్దారు జి.నరేష్ కుమార్, ఇవోపిఆర్డి జె.డి.వి.ప్రసాదు, సహాయక ఇంజనీరు వై.వి.ఆర్. నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి గంటా శాంత కుమారి,తదితరులు హాజరయ్యారు.

# 5న భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీ ఏలూరు నుండి భద్రాచలానికి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సుల్ని నడపబడటం జరుగుతోంది. ఈ బస్సులు 5 తేదీ మధ్యాహ్నం 3 గంటలకి,సాయంత్రం 7 గంటలకి నడపబడుతుంది. భక్తుల సౌకర్యార్థం రిజర్వేషన్లు ప్రారంభించబడినవి.ఈ టికెట్లు ఆన్లైన్ ద్వారా కూడా రిజర్వేషన్ పొందవచ్చును. అదే విధంగా ఒకే ఊరు నుండి 40 లేదా 50 మంది భక్తులు ఉన్నచో వారి సౌకర్యార్థం అదే ఊరు నుండి రానుపోను ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడును. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని భక్తుల రద్దీనిబట్టి ఎన్ని బస్సులైనా ఏర్పాటు చేయబడునని డిపిటివో వరప్రసాద్ తెలియజేశారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ వేగవంతం చేయాలి

### మార్టేరు జంక్షన్లో క్రైస్తవుల భారీ ర్యాలీ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**ఆచంట నియోజకవర్గంలో క్రైస్తవులు మార్టేరు జంక్షన్లో భారీ శాంతి ర్యాలీ మానవహారం నిర్వహించారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం విచారణ వేగవంతం చేసి బాధ్యుతులైన వారిని కఠినంగా శిక్షించాలి అని క్రైస్తవులపై జరుగుతున్న దాడిని అరికట్టాలని కోరుకుంటున్న క్రైస్తవ సంఘ నేతలు ప్లకార్డ్స్ పట్టుకుని రోడ్డు ర్యాలీ చేశారు.ఆచంట నియోజకవర్గం యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మార్టేరు జంక్షన్లో సోమవారం సాయంత్రం శాంతియుత ర్యాలీ నిర్వహించారు.

ఈ శాంతియుత ర్యాలీకి ఆచంట నియోజకవర్గంలోని మండలాల నుండి వేలాదిమంది క్రైస్తవ నాయకులు, యూత్ నాయకులు, శ్రీసమాజ నాయకులు, విశ్వాసులు, క్రైస్తవ అభిమానులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు అభిమానులు ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.పలువురు వక్తలు మాట్లాడుతూ రాజమండ్రిలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ దీనిపై ఉన్నత న్యాయస్థానం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు, క్రైస్తవులపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వాలు నోరు మెదపడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పలివెల ప్రేమ్ కుమార్,పాలపర్తి రాజబాబు, గెడ్డం సామ్యూల్ జాన్సన్, కోటే సామ్యూల్‌రాజ్,ఐ.దేవిద్రాజు,కె.దేవిద్రాజు,ఎమ్మెస్ కుమార్, డి.ఆనంద్, జి.తిమోతిరాజ్, బొడ్డి. డేవిడ్ రాజ్, నన్నేటి పుష్పరాజ్, యాదాల రవిచంద్ర, పోతుముడి రామచంద్రరావు, పిల్లి నాగన్న, ఉనమట్ల మునిబాబు, కెతా గోపాలం, శర్మ ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముదినేపల్లి మండలంలో 100 సిసి కెమెరాలు : ఎస్సై వీరభద్రరావు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** నేరశాతాన్ని అరికట్టేందుకు ముదినేపల్లి మండలంలో 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన్నట్లు ఎస్సై వీరభద్రరావు అన్నారు. ముదినేపల్లి పీఎస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదినేపల్లి వై జంక్షన్, కైకలూరు రోడ్ , గురజ సెంటర్ , వడాలి , సింగరాయపాలెం , కొత్తపల్లి , వైవాక ప్రధాన కుడళ్ళ వద్ద , బీసీ హాస్టల్స్ , పాఠశాల , కళాశాలల ముఖ్యమైన స్థలాల్లో ఈ సీసీ కెమెరాలు నిరంతరం నిఘా ఉంటుందన్నారు. నిఘా నీడలో ముదినేపల్లి మండలం ఉంటుందని శాంతిభద్రతల పరిరక్షణకు దోహద పడుతున్నాయన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## బిషప్ జయరావుకు 34వ గురు పట్టాభిషేక శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు 34వ గురుపట్టాభిషేక మహో త్సవ వేడుకలు సోమవారం బిషప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ బిషప్‌ను కలిసి సమిష్టి కృషితోఆయన కోస్తా జిల్లాలలో ఆధ్యాత్మిక విద్య వైద్య పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. శాలువా జ్ఞాపకతో సత్కరించారు.

## శ్రీశ్రీశ్రీ కనకదుర్గ, అన్నపూర్ణ, విశ్వేశ్వరస్వామివారినీ దర్శించుకున్న ఎమ్మెల్యే



**బుట్టాయిగూడెం ,మేజర్‌న్యూస్:** మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం సందర్శించారు. ఆలయ లో ఎమ్మెల్యే బాలరాజుకి ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల 100వ ఉత్సవాలు ఘనంగా నిర్వహించినందుకు ఆలయ ధర్మకర్త భౌమ రాజు సత్యనారాయణ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ అల్లూరి రత్నాజీ రావు లను ఎమ్మెల్యే బాలరాజు అభినందించారు. శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి, స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాండ్ర రవి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గురజాల వెంకటేశ్వరరావు, గద్దె కృష్ణ విజయ్, నాగ దుర్గారావు, ఇల్లా సూరిబాబు, పిడక మురళి, టిడిపి నాయకులు హర్ష , పుసులూరి రవి చందు , పుసులూరి వీర్రాజు, పి. మంగరాజు ,జి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన కాపులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేయాలి..కూనపరెడ్డి



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**మండలంలోని వైయస్ పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, నరసాపురం మండల కాపు సంఘ మాజీ అధ్యక్షులు కూనప రెడ్డి వీర వెంకట విజయ రంగారావు సోమవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో కాపు సామాజిక వర్గం ప్రధాన పాత్ర పోషించిందని అర్హులైన కాపుల అందరికీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.పేద కాపుల ఉన్నత విద్యకు కాపు కార్పొరేషన్ ద్వారా లోన్లు అందజేయాలని, పేద కాపుల విద్యకు ఆర్థిక ప్రోత్సాహం ఇప్పించి ఆదుకోవాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పింఛను ఇప్పించేందుకు కృషిచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు .నర్సాపురంలో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని ,పేద కాపు లకు ప్రత్యేక మైన రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయాలని కూనప రెడ్డి వీర వెంకట విజయ రంగారావు కొత్తపల్లిని కోరారు. ఈ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు.

## పరుపుల కంపెనీలో అగ్ని ప్రమాదం





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణం లోని 9వ వార్డులో కార్చెర్ల వారి పరుపులు తయారు చేసే గోడౌన్‌లో సోమ వారంభారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్లు చెబుతున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే భారీ నష్టం జరిగింది. సుమారు 30 లక్షలు విలువ చేసే పరుపులు కాలి బూడిద అయినట్లు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలలో పాల్గొని, బాధితులను పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన, టిడిపి,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

### – వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నల్ల రిబ్బన్‌లతో నిరసన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగను ఏలూరులో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నగరంలోని అల్లూరి సీతారామరాజు స్టేడియం పెన్షన్ లైన్ మదీనా మస్జిద్ అహలే హదీస్ ఈద్గాలవద్దకు సోమవారం ఉదయం7.30 వెళ్లారు. నెల రోజులు ఉపవాస దీక్షలుచేపట్టిన ముస్లింలు, నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ పండుగను వాడవాడలా జరుపుకుంటున్నారు. పట్టణంలోని ముస్లింలు తంగేలముడి, గన్ బజార్, పెన్షన్ మహల్లా, కత్తెపు వీధి, నుంచి, వేలాదిమంది అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్ద్ అంటూ పెన్షన్ లైన్ అహలే హదీస్ ఈద్గాకు చేరుకుని ఆలింగనం చేసుకుని ప్రార్థనలు చేశారు.

అనంతరం వక్ఫ్ సవరణ బిల్లుని ముస్లిం సమాజం వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఈద్గా నమాజులో పాల్గొన్న ముస్లింలు తమ చేతికి నల్ల రిబ్బన్‌లు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ నమాజులో పాల్గొన్నరు.

### 600 మంది లస్కర్లకు రూ.6 కోట్లు విడుదల పట్ల

## 'చోడగిరి' హర్షం



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** జలవనరుల శాఖ గోదావరి డెల్టా సిస్టంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో సుమారు 600 మంది లస్కర్లగా పనిచేస్తు న్నారు.వారికి 10 నెలలుగా జీతాలు రాని పరిస్థితిని తెలుసుకొని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులుతో మాట్లాడి రూ. 6కోట్ల50లక్షలను ఉగాది రోజున విడుదల చేశారు. ఏజెన్సీ వారికి జమ అయ్యేలా కృషి చేసిన మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకి రాష్ట్ర ఇరిగేషన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# ముస్లిం సోదరుల హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం






**- ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేసేందుకు కూడా తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. ఈ విషయంలో ఎంతకైనా వెనకాడేది లేదంటూ వ్యాఖ్యానించారు. ఏలూరు పాతబస్టాండ్ సమీపంలోని కర్బలా మైదానంలో అంజుమన్ – ఎ – ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ముస్లిం సంప్రదాయం ప్రకారం మతపెద్దలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో పాటూ ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ముస్లింలకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ముస్లిం సోదరుల హక్కుల సాధించిపెట్టేందుకు పోరాటాలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానంటూ పేర్కొన్న ఎమ్మెల్యే చంటి. ఈ విషయంలో అవసరమైతే తన పదవిని త్యాగం చేసేందుకు కూడా వెనుకాడేది లేదంటూ వ్యాఖ్యానించారు. హిందూ, ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసికట్టుగా ఉండేందుకు అవసరమైన సుహృద్భావ వాతావరణం ఎప్పుడూ ఉంటుందని, ఒకరికొకరు పరస్పరం సహాయ, సహకారాలు అందించుకుంటూ సోదరభావంతో మెలగాలని ఎమ్మెల్యే చంటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, కో– ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, తిరుపతన్న రాజేష్ ముస్లిం మత పెద్దలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి, జబి ఉల్లా ఎండి సులేమాన్, అస్లాం షరీఫ్, రాజా అహ్మద్, ఎండి ఇక్బాల్, అంజాద్ బాషా, షేక్ జావిద్ మారం అను, ఎండి జానీ కార్పొరేటర్ ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**– ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్న్యూస్ :** రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని సోమవారం రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అతి పవిత్రమైన ఈపండుగ లౌకిక వాదం, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యం అవుతుందని,ఆ దిశగా ప్రభుత్వం రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు రూపొందించిందని వెల్లడించారు.ఆ అల్లాహ్ ఆశీర్వాదాలతో ముస్లిం సోదరులు తలపెట్టిన ప్రతి పని విజయవంతం కావాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు. శాంతి పరస్పర సహకారం ఐక్యమత్యంతో జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్



**పెదపాడు,మేజర్ న్యూస్ :** క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యం ఉన్న రంజాన్ వేడుకలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, వట్లూరు నందు నిర్వహించడం జరిగింది. ప్రత్యేక వంటకంగా పిలువబడే షీర్ ఖుర్మాను ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి విద్యార్థులకు తినిపించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం సర్వ మత సమ్మేళనం అని,విద్యార్థులను కూడా అదే దిశగా మనం ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్తో పాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి



**తణుకు,మేజర్ న్యూస్ :** కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు కోరుతూ మే 20 న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని తణుకు ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. సోమవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్యభవన్ నందు జరిగిన ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశానికి భీమారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను కట్టు బానిసలను చేయడమే కాకుండా జీవించే హక్కును హరించి వేస్తాయన్నారు. దినానికి 8 గంటల పని తీసేసి 10 గంటలు పెట్టడం,యూనియన్లు పెట్టుకునే హక్కు నిరాకరించడం, కనీస వేతనాలు అడిగే హక్కు లేకుండా చేయడం లాంటి కార్మిక వ్యతిరేక విధానాలు లేబర్ కోడ్ ల ద్వారా అమలుకు పూనుకోవడం కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టడం తప్ప మరొకటి కాదన్నారు.ఈ సమావేశానికి ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సావారపు దేవీ, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి,పట్టపు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నెహ్రూకు ఆడియో విజువల్ సూపర్వైజంగా పదోన్నతి



**భీమవరం,మేజర్న్యూస్:** జిల్లా సమాచార శాఖ భీమవరం కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్గా పనిచేస్తున్న సిహెచ్ శ్రీనివాస నెహ్రూకు ఆడియో విజువల్ సూపర్వైజర్గా పదోన్నతి కల్పించి ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి బదిలీ చేస్తూ విజయవాడ సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకు లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం 31వ తేదీ న భీమవరం కార్యాలయం విధులు నుండి రిలీవ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు,సి హెచ్ శ్రీనివాస్ నెహ్రూను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. శ్రీనివాస్ నెహ్రూ ఆడియో విజువల్ సూపర్వైజర్గా పదోన్నతి పొందడం పట్ల ఏపీఆర్ కె.సత్యనారాయణరాజు, రికార్డ్ అసిస్టెంట్ డి.సోమరాజు,ఫోటోగ్రాఫర్ పివై.రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు అభినందనలు తెలిపారు.

## కోడి వ్యర్థాలు సరఫరా చేస్తున్న వాహనం సీజ్




**పెదపాడు,మేజర్ న్యూస్ :** నూజివీడు డిఎస్పి కెవివి ఎన్ వి ప్రసాద్,పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి వ్యర్థాలు అక్రమ రవాణాపై దృష్టి పెట్టారు. సోమవారం ఉదయం ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించారు. పెరికిడు రోడ్ భారత్ బెంజ్ ఎపి 39 టిజెడ్ 5455 వాహనంలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారీని సీజ్ చేశారు. వాహన డ్రైవర్,వాహన యజమాని,చేపల చెరువు యజమాని పై కేసును నమోదు చేసి కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ శారద సతీష్ తెలియజేశారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ కోరుతూ మల్లవరంలో ర్యాలీ



**నరసాపురంరూరల్, మేజర్న్యూస్ :** ఈనెల 25న రాజమండ్రిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం పై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, హైకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని కోరుతూ మండలంలోని మల్లవరం గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి క్రైస్తవ సంఘాలు, అంబేద్కర్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది మతోన్మాద శక్తులు క్రైస్తవులపై దాడులు చేస్తున్నారని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నో వేల మందిని తన ఉపన్యాసాలతోమంచి వ్యక్తులుగా తయారుచేసిన పాస్టర్ ప్రవీణ్ మృతి చెందటం బాధాకరమన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తే పలు అనుమానాలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై లోతైన దర్యాప్తు చేయాలని వారు కోరారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వస్తున్నాయని, ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పాస్టర్ ప్రవీణ్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పాస్టర్ కుటుంబానికి న్యాయం చేయాలని, నిజాలను వెల్లడించాలని నినాదాలు చేశారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరం ప్రారంభం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కుట్టు మిషన్ జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ శిబిరం ప్రారంభించారు, కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ ట్రస్ట్ స్థాపించి ఏడు సంవత్సరాలు పూర్తి అయింది అని, గత ఏడు సంవత్సరాలుగా పేద విద్యార్థుల కు బాస్కెట్బాల్ క్రీడలో ఉచిత శిక్షణ ఇస్తూ, హాస్టల్ వసతి కల్పిస్తూ ఎంతోమంది ని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దుతూ,మార్టేరు గ్రామంలో ఎప్పుడు ఏ క్రీడా పోటీలు నిర్వహించినా క్రీడాకారులకు వ్యాయామ ఉపాధ్యాయులకు వసతులు కల్పిస్తున్నామని, ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. దీనికి అంతకు కారణం నన్ను వెన్నంటే ఉండి నడిపిస్తున్న నా ప్రాణ స్నేహితుడు, ట్రస్ట్ చీఫ్ పాట్రన్ అయిన ఖండవల్లి కిషోర్ యూఎస్ఏ,నా తోటి ట్రస్ట్ సభ్యులు సోమారెడ్డి, సత్తి పండు,రామారెడ్డి, మురళి శ్రీనివాసరెడ్డి,చింత రామకృష్ణ, అంతకు ముందు ముఖ్య అతిథి, వ్యాపార వేత్త గూటాల కనక రాజు ఉచిత కుట్టు మిషన్ జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ శిబిరం ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ చిన్న నాటినుండి సుబ్బన్న రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ తను ఇప్పుడు ఉన్న స్థాయికి చేరుకోవడానికి ఎంత కష్టపడవలసి వచ్చిందో తెలియ చేస్తూ కష్టపడితే ఫలితం దానంతట అదే వస్తుంది అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిల్లా రెడ్డి సేవా సంఘం కార్యదర్శి గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి, వివేకానంద స్కూల్ అధినేత గుడిమెట్ల రామారెడ్డి, మానవత మండల ప్రెసిడెంట్ కర్రి కృష్ణా రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణమూర్తి, రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, కుట్టు మిషన్ జ్యూట్ బ్యాగ్ తయారీ టీచర్స్, భాగ్యలక్ష్మి, భవ్య, సత్యవతి శిక్షణ కోసం సుమారు 50 మంది స్థానిక మహిళలు వచ్చారు. ముఖ్య అతిథి గూటాల కనకరాజు,మానవత అధ్యక్షుడు కర్రి కృష్ణా రెడ్డి,ట్రస్టు సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి,మానవతా సభ్యుల కొత్త సత్యనారాయణ మూర్తి, మానవత రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, మానవతాకార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ ప్రసంగించారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలంలో వడాలి , చినకామనపూడి, పెదకామనపూడి, చిగురుకోట గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు.ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ,మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి , జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకయ్య,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు సత్యవోలునాగలక్ష్మి ఎన్డీఏ నాయకులు బొర్ర చలమయ్య , దావు నాగరాజు , చలసాని జగన్మోహన్రావు , కొత్తూరి విఠల్ , యర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఎంసి చైర్మన్ 'మామిళ్ళపలి'కి 'దాసరి' శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా నియమితులైన మామిళ్ళపల్లి పార్థసారథిని పూల మొక్కతో అభినందించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఎపి మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విజయానికి అంతర్గతంగా నిరంతరం శ్రమించి ఆయనకి ఘనవిజయం చేకూర్చిన వ్యక్తికి ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందింపదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకం శెట్టి దాలి రాజు,కృష్ణ, ఎం గంగాధర్ రావు, గొల్ల బాబ్జి,తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఉన్నత స్థాయి న్యాయవిచారణ చేయాలి : క్రైస్తవ సంఘాలు






**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు పక్కన పాస్టర్ ప్రవిణ్ పగడాల మృతదేహాన్ని స్థానికులు గుర్తించారని కాని ఆరోజు నుండి ఆయన రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ మృతి చెందలేదని,అనుమానాలు ఉన్నాయని ఇది హత్యేనని పాస్టర్లు, క్రైస్తవ నాయకులు, అభిమానులు, దళిత,ప్రజా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు.సోమవారం సాయంత్రం 4 గంటలకు మార్టేరు జంక్షన్ (నర్సాపురం – నిడదవోలు హైవే)లో ఆచంట నియోజకవర్గ స్థాయిలో యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై రోజుకు ఒక రకంగా మీడియాలో వస్తున్న కథనాలకు నిరసన తెలియజేస్తూ, పాస్టర్ ప్రవీణ్ మరణంపై ఉన్నత స్థాయి న్యాయవిచారణ కోరుతూ, క్రైస్తవులపై, చర్చిలపై దాడులను నివారించి దోషులకు కఠిన శిక్షలు వేయాలని ప్రజా,దళిత సంఘాల సహకారంతో పెద్ద ఎత్తున మహిళలు, యవనస్తులు, క్రైస్తవ అభిమానులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్స్ పాలపర్తి రాజకుమార్, పలివెల ప్రేమ్ కుమార్, గెడ్డం శామ్యూల్ జాన్సన్, కొడమంచిలి డేవిడ్, తిమోతి రాజు,బిషప్ బెనర్జీ,బొడ్డు దేవిద్రాజు,గుత్తుల సాల్మన్ దొర,మోజెస్,మాల మహానాడు రాష్ట్ర నాయకులు నన్నేటి పుష్పరాజ్, దళిత నాయకులు ఉన్నమట్ల మునిబాబు, యాదాల రవిచంద్ర, కమ్యూనిస్టు నాయకులు కేతా గోపాలం,శర్మ, సుబ్బరాజు, ఎస్సీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చవ్వాకుల భరత్,టిడిపి నాయకులు వెలగల మల్లి, వైఎస్ఆర్సిపి నాయకులు, విప్పర్తి ప్రభాకర్, పోతుమూడి రామచంద్ర తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మాట్లాడగా, వేలాదిగా పాస్టర్లు, విశ్వాసులు, యవ్వనస్తులు, క్రైస్తవ అభిమానులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు మద్దతు ప్రకటించారు

## నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డుకు ఎంపికైన హిందీ ఉపాధ్యాయురాలు భవాని



**కైకలూరు,మేజర్‌న్యూస్:** మండవల్లి చిన్న ఆగ్రహం గ్రామానికి చెందిన కిలాడి శ్రీనివాసరావు, జ్యోతిల కుమార్తె భవాని శ్రీ చైతన్య హైస్కూల్‌లో హిందీ టీచర్‌గా పని చేస్తున్నారు, ఏప్రిల్. 14 డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డు కి ఎంపికైనట్లు తెలియజేశారు, ఈ అవార్డు సదరన్ ప్రయివేటు టీచర్స్ లెక్చరర్ అసొసేషియన్ ఆద్వర్యంలో ఎప్రిల్ 13న ప్రముఖులు చేతులమీదుగా పురస్కార అవార్డు అందుకోను న్నారు.ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బేడ, బుడగలను ఎస్సీ జాబితాలో చేర్చడం పట్ల హర్షం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బేడ,బుడగ కులస్థులను ఎస్.సి జాబితాలో చేరుస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూఆ వర్గాలకు చెందిన సంఘ జిల్లా అధ్యక్షులు ఇంగువ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ని ప్రత్యేకంగా కలిసి, పూలమాలలతో సత్కరించారు. బేడ, బుడగ కులస్థులను ఎస్. సి జాబితాలో చేర్చడంపై ప్రకటన పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే నాయకర్ ద్వారా ప్రత్యేకంగా ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడా, బుడగ సంఘం సభ్యులు కుమారి జయరాజు, టేకు నర్సింహాస్వామి, ప్రసాదం దుర్గారావు, కుమారి శ్రీను, వైరంగం బోడియ్య, నాయుడు, చిన్న శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మీకు అండగా ఉంటాను.. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్‌ని కలిసిన కైకలూరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు. ఇటీవల వారు ఎదుర్కొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మీ ఉద్యోగాలు మీకే ఉంటాయి మీ మీద వివక్ష తగదని మీ విషయం సర్పంచ్ తో, ఉన్నతాధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని రాబోయే రోజుల్లో కూడా మీకు ఎలాంటి కష్టం వచ్చిన నాకు తెలియజేయండి అని నేను మీ అందరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ప్రభుత్వవిప్ నాయకర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మేదర్లవంతెన వద్ద,శ్రీ కోదండ రామాలయం ఆలయ విగ్రహ ప్రతిష్ట,అన్నసంతర్పణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. సోమవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ ప్రార్ధన



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పవిత్రమైన రంజాన్ పర్వదినాన ఈద్గా మైదానంలో ముస్లింల రంజాన్ ప్రార్ధన భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాకినాడ పిఠాపురం రోడ్డులో ఈద్గా మైదానంలో రంజాన్ సందర్భంగా ఉదయం 8 గంటలకు ముస్లిం సోదరులు ఈద్నమాజ్ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విచ్చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈద్ ప్రార్ధనలను కాకినాడ మెయిన్ రోడ్డులో గల జామియా మసీదు ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీ ఈద్ నమాజ్ నిర్వహించారు. ఈద్ నమాజ్‌ను నిర్వహించిన ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీని నూరానీ జమాల్ శేర్ తనయుడు బేర్ తరపున నూరానీ కమిటి సభ్యులు రెహ్మాన్ ఖాన్, లాతీఫ్ ఖాన్లు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ముస్లింలకు ఎమ్మెల్యే లేరని భావన ఉండటం సహజమే అని, కాని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి ఒడబాబు ముస్లింల ఎమ్మెల్యేగా పనిచేయడం జరుగుతుందని ఆయన ముస్లింలకు భరోసా ఇచ్చారు. కేంద్రం తీసుకొని వస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను కాకినాడ ముస్లింలందరూ వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆయుడు దృష్టికి తీసుకొని వెళ్తానన్నారు. అనంతరంపెద్ద మసీద్ మత పెద్ద ఇమాం అబ్దుల్ రజాక్ రజ్వీ మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ గారి అడుగు జాడల్లో నడవాలని బోధించారు మరియు హిందూ, ముస్లిములు అన్నతమ్ముళ్ళ లాగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో సామూహిక ప్రార్ధనలు చేయడంతో ఐక్యత పెరగడంతో పాటు ఆధ్యాత్మికత వల్ల సన్మార్గం అలవాడి చెడు అలవాటులకు దూరం అవుతారని నెల రోజులు ఆధ్యాత్మిక మార్గంలో గాడపడంతో మంచి నడవకడితో జీవించడం సాధ్యం అవుతుందని అంతేకాక రంజాన్ నెలలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ ఇఫ్తార్ విందుల్లోపాల్గొంటారని, ఇతర మతాల వారిని సైతం ఆహ్వానిస్తారని ఇలా చేయటం వల్ల సోదరభావం పెంపొంది శాంతియుత సమాజం స్థాపన సాధ్యం అవుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జామియా మసీదు ధ్యక్షులు ఎస్.ఏజాజుద్దీన్, ప్రముఖ న్యాయవాదులు ఎస్కె మొహిద్దీన్, జవహర్ ఆలీ, ప్రముఖ వ్యాపారవేత్తలు లీషా, బషీర్, టిడిపి మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు ఎస్కె రహీం, నాయకులు తాజుద్దీన్, అన్సరీ, సయ్యద్, ఖాన్, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.


# సేవా స్ఫూర్తికి నిదర్శనం బడే వేంకట కృష్ణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సేవా స్ఫూర్తికి నిదర్శనంగా బడే వేంకట కృష్ణ ఆదర్శప్రాయం గా నిలుస్తారని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ తోట సుధీర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జగన్నాధపురం 17వ డివిజన్‌లో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి బడే వేంకట కృష్ణ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ, ప్రజా సేవా సిద్ధాంత లక్ష్యాయాలతో ముందుకు సాగుతున్న జనసేన పార్టీకి బడే వేంకటకృష్ణ లాంటి నిశ్వార్ధ సేవలు అందించే నాయకులు కలిగి ఉండడడం పార్టీకి మరింత ఉన్నతమైన కీర్తిని సంపాదించి పెడుతుందని తెలిపారు. ప్రతీ పుట్టినరోజు పండుగకు ఏదో రకమైన ప్రజల ఉపయోగంఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.

ఈ జన్మదిన వేడుకుల్లో నగరంలో సుప్రసిద్ద ఆసుపత్రిలకు సంబంధించిన వైద్యుల బృందం ఉచితంగా పేదలకు అన్నిరకాల ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని చైర్మన్ సుదీర్ పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వనమాడి ఉమాశంకర్, సూపర్ బజారు చైర్మన్ పెస్సంగి ఆదినారాయణ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ చిట్ల కిరణ్ ఈ ఉచిత వైద్య శిబిరాలను పర్యవేక్షణ చేసారు.

# కుల మతాలకతీతంగా జీవిద్దాం



**– కాకినాడ క్రైస్తవ సమాజం**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రముఖ సువార్తికులు, క్రీస్తు ప్రేమ ప్రబోధకులు బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా కాకినాడ క్రైస్తవ సమాజం సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు సమన్వయంతో సోమవారం ఉదయం కాకినాడ భానుగుడి జంక్షన్ నుంచి కొండయ్యపాలెం ముత్తా గోపాలకృష్ణ వారధి మీదుగా కలెక్టర్ కార్యాలయానికి "శాంతి ర్యాలీ" చేసారు. ఈ సందర్భంగా సివైఎఫ్ అడ్వైజర్ బిషప్ రెడ్డి జ్యోతి కుమార్, సి.వై.ఎఫ్ మూర్తి రాజు, బిషప్ జోసఫ్ బెన్ని మాట్లాడుతూ "ప్రతీకారం వద్దు – ప్రేమతత్వమే ముద్దు" అని మృతుని కుటుంబానికి ధైర్యం కోసం, సమాజానికి రక్షణ కోసం, శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు దూసర్లపూడి రమణ రాజు, సిపిఎం నాయకులు పలివెల వీరబాబు, శేష బాబ్జీ సంఘీభావం ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు మోసా అబ్రహం, పరిమి ఐజాక్, కె.జాన్ ప్రసాద్, ఎస్.సామ్యూల్, దొమ్మేటి సాగర్, కె.మోసెస్ కుమార్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు రిక్కీ గూటం, సిటీ పాస్టర్స్ ఫెలోషిప్, సిటీ సబర్బన్, సీ షోర్, కోస్టల్, సివైఎఫ్ నాయకులు దూదిపాల్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, విజయ భాస్కర్, మచ్చా బుజ్జిబాబు, కొమ్ము రాజు, ట్రస్ట్ శ్రీనివాస్, ఎన్.సి.సి నాయకులు, సివైఎఫ్ జిల్లా నాయకులు మాసా సుధీర్ సన్నీ, ప్రవీణ్, జీవన్, వివిధ ప్రాంతాల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, సంఘస్తులు పాల్గొన్నారు.

# ముస్లిం పెద్దలకు స్వీట్స్ పంచిన మండపాక దుర్గాప్రసాద్



కాకినాడ, మేజర్ న్యూస్ : ముస్లిం సోదరులు ప్రతి ఏటా నెలరోజులు పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రోజుకు అయిదు సార్లు నమాజ్ నిర్వహించి సంపాదనలో తోటి వారికి ఆర్థిక సహాయం చేసి రంజాన్ పండుగ ను నిర్వహించుకోవడం ఆదర్శనీయమని 21వ డివిజన్ జనసేన పార్టీ ఇన్చార్జ్ మండపాక దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక జగన్నాదపురంలో గల మక్కా మస్జిద్ నందు కమిటీ పెద్దలను కలసి వారికీ స్వీట్స్ పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండపాక మాట్లాడుతూ కుల మత వర్ణ వర్గ భాష ప్రాంతం ఏదైనా వివిధ మతాలు పరస్పర గౌరవ భావంతో మెలిగి విశ్వమానవ శాంతికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కాజా మొహిద్దిన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్, సెక్రెటరీ హరీష్ షేక్ మొహిద్దిన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ షాకీర్, ముస్లిం పెద్దలు, జన సైనికులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలతో అగచాట్లు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ సూర్యనారాయణ పురం రైల్వే గేటు దగ్గర రోడ్డు మీద కంకర ఇసుక ఐరన్ ఇష్టారాజ్యంగా వదిలేసిన తీరుగా నగరంలో అక్రమ కట్టడాల నిర్మాణం జోరుగా సాగుతున్నదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రజలకు పాదచారులకు వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా నిర్మాణాలు జరగడానికి గల ప్రధాన కారణం కాకినాడ కార్పోరేషన్ సిటీ ప్లానింగ్ విభాగ అధికారుల నిర్లక్ష్యం వలన అగచాట్లు ఏర్పడుతున్నాయి. మాఫీయా టీమ్ నిర్వహణ వలన జోరుగా అక్రమ భవంతులు ఏర్పడు తున్నాయన్నారు. సమీక్షలు, అజమాయిషీ, సస్పెన్షన్ మెమో వంటి చర్యలు శూన్యం కావడం వలన లెక్కచేయని పరిస్థితి కార్పోరేషన్‌లో వుందన్నారు. ఫ్లెక్స్ ఫ్రీ సిటీ నిర్వహణలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయడంలో విఫలం చెందిన అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడం తగదన్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం అమలాపురంకు చెందిన పచ్చిగోళ్ళ నాగ వెంకటకృష్ణ సుబ్బారావు, ఇందిరా కుమారి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతంపలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** శాంతి,సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పెదవేగి మండలంలో పలు మసీదుల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు పెద్దపండుగ రంజాన్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నదాంట్లో కొంత ఇతరులకు సాయం చేయడం అనేది రంజాన్ పర్వదినం ప్రత్యేకతగా ఆయన పేర్కొన్నారు. రంజాన్ అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. అనంతరం ముస్లింలకు మేక మాంసం, పాలు అందించారు. మాంసం, పాలు పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని, 16 ఏళ్ళుగా నిరంతరాయంగా రంజాన్ రోజున మాంసం, పాలు పంపిణీ చేస్తూనే వచ్చామని ఆయన గుర్తు చేశారు. అధికారం ఉందని, ఒకలాగా,లేనిరోజున మరోలా ఉండే మనస్తత్వం కాదని, పేదల కడుపు నింపడమే ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ రోజు ఏఒక్క ముస్లిం పేదరికం కారణంగా అర్ధాకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రతి సంవత్సరం మాంసం,పాలు అందిస్తున్నామని.ఆయన స్పష్టంచేశారు. దెందులూరు నియోజకవర్గంలోని ముస్లింలు అందరికి దాదాపుగా టన్నున్నర మేక మాంసాన్ని ఉచితంగా అందించామని ప్రభాకర్ వివరించారు. లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకా కనకరాజు, ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత పార్టీ నాయ కులు బొప్పన సుదాకర్, తాతా సత్యనారాయణ, రావిపాటి పిచ్చియ్య చౌదరి. శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు. నారాయణ, చిట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

# గంధం బోసు పిల్లలకు ఉచిత విద్యను అందిస్తాం

**– విహెచ్‌పి రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ వెల్లడి**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** గంధం బోసు,అతని భార్య గంధం శాంతి కుమారి అకాల మరణం చెందడంతో వారి పిల్లలకు వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలలో ఉచిత విద్య ఉచిత వసతితో పాటు వారికి అవసరమయ్యే అన్ని సౌకర్యాలతో పూర్తి ఉచిత విద్యను అందిస్తామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోసు పిల్లలకు 10వ తరగతి పూర్తయినా వారు ఉన్నత విద్యను అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. గంధం బోసు పిల్లలను విద్యలో తీర్చిదిద్దేందుకు అన్నివేళలా వాల్మీకి విజ్ఞాన కేంద్రం సహకరిస్తుందని తెలిపారు. తామచేపట్టు పోయే కార్యక్రమాన్ని కుటుంబ పెద్ద గంధం నాగేశ్వరరావుకి ఇప్పటికే తెలియజేయడం జరిగిందని అన్నారు. బోసు కుటుంబ సభ్యులు తమను ఎప్పుడైనా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. గంధం బోసు తన భార్య శాంతి కుమారి మృతి తమకెంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మామిళ్ళపల్లి గంగరాజు పేరిట సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

**– ఎమ్మెల్యే బడేటి చంటి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెద్దలను స్మరించు కుంటూ వారి పేరిట సేవా కార్యక్రవ మాలను నిర్వహించడం ఎంతో ఆదర్శనీయమని ఎమ్మెల్యే బడేటిచంటి ప్రశంసించారు. ప్రముఖ వ్యాపార వేత్త, దివంగత మామిళ్ళపల్లి గంగరాజు 25వ వర్థంతి సందర్భంగా సోమ వారం ఏలూరు పాతబస్టాండ్ సమీపంలోని శ్రీ మఠ్రి అభయ ఆంజనేయ స్వామివారి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి తొలుత ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వయంగా ఆహార పదార్ధాలను వడ్డించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి తనతండ్రి మామిళ్ళపల్లి గంగరాజు జ్ఞాపకార్థం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో –ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు నెరుసు వెంకట సుబ్బయ్య యాదవ్, ఆర్నేపల్లి తిరుపతి, త్రిపర్ణ రాజేష్, మామిళ్ళపల్లి నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు ఆరోగ్యానికి మేలు : సంఘ సేవకులు రంగసాయి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** చేనేత వస్త్రాలు ఆరోగ్యానికి మేలని, పూర్వ కాలంలో అన్ని కూడా చేనేత వస్త్రాలపై ఆధారపడే వారిని, నేడు చేనేత కార్మికులు దుస్థితి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వీరికి సంపూర్ణ రాయితీ తోపాటు 20 శాతం విద్యుత్ ఉచితంగా అందించడం గొప్ప విశేషమని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి అన్నారు. చేనేత వస్త్రాల వాడకంపై ఇంటింటికి ప్రచార భేరి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అప్కో సహకారంతో నిర్వహించారు.

ప్రస్తుతం చేనేత వస్త్రాలపై అవగాహన పెంపొందించాలని, ప్రతి అపార్ట్ మెంట్ వద్ద ఎగ్జిబిషన్ అండ్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈపరిశ్రమలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, చేనేత వస్త్రాలను వాడలని అన్నారు. అప్కో మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈఏడాది 30శాతం డిస్కౌంట్ అందిస్తుందని, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేయడం ఒక స్ఫూర్తి అని అన్నారు.

# దగ్గులూరులో ఘనంగా రంజాన్ వేడుకలు





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలంలో దగ్గులూరు గ్రామం నందు ఘనంగా ఆల్ మదీనా ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ హాజీ ధరమ్ మదీనా ఆధ్వర్యంలో 600 మంది పేదవారికి చికెన్ పలావుతో భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం రంజాన్ తోఫా చీరలు లుంగీలు నిత్యవసర సరుకులు వితరణ చేశారు, మసీదు గురువు రిజ్వాకు పదివేల నూట16లు అందజేశారు, అలాగే ప్రముఖ హార్మోనిస్టు కొప్పిశెట్టి రాధాకృష్ణకు నగదు, 26 కేజీలు బియ్యం బస్తాలు అందజేశారు, ఈ సందర్భంగా మదీనా మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం తనకున్న దానిలో పది మందికి సహాయం చేయాలని సంకల్పంతో చేస్తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో షేక్ బాషా, షేక్ షీలా సాహెబ్,షేక్ చన్ బాషా, షేక్ కొండా షరీఫ్, ఎంపీటీసీ త్యాగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు సోమవారం అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాసం చేసి,సోమవారం దీక్షలు విరమించారు.

మండలంలోని పలుగ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పరస్ప రం ఆలింగనం చేసుకుని, శుభాకాంక్షలు చెప్పుకుని, ఆలయ్ బలయ్ చేసుకున్నారు.షీర్ ఖుర్మా అనే మధుర మైన సేమ్యా పాయసాన్ని వండుకుని, చుట్టూ ప్రక్కల సన్నిహితులకు పంచారు.రం జాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు ఎన్.టి.ఆర్. భరోసా ఫించన్లకు రూ.113.14 కోట్లు

**– ఏప్రిల్ మాసంలో 2,60,195 మందికి పంపిణీకి ఏర్పాట్లు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్ టిఆర్ భరోసా పించను పథకము ఏప్రిల్ '2025 నెల పింఛను చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశం ల ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభం అగునని ఏప్రిల్ 1వ తేదీ ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి 2తేదీన పంపిణీ చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ నెలలో 2,60,195 మంది ఫించన్ దారులకు 113.14కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా ఏప్రిల్ 1వ తేదీన 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలి అనిదానికి అనుగునంగా అధికారులు అందరూ పనిచేయాలని తెలియచేసారు.

జిల్లాలో ఏప్రిల్ 1వ తేదిన ఉదయం 7గంటల నుండి ఫించన్లు న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీ సిబ్బంది 5292 మంది తప్పకుండా ఉదయం 7గంటలకు పంపిణీ ప్రారంభించాలని ఫించన్ పంపిణీలో ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కోరారు. అలాగే ఫించన్ దారులకు ఫించన్ తప్పకుండా ఇంటి వద్దనే ఇవ్వవలెను ఎట్టి పరిస్తితులలో 300 మీటర్స్ లోపు పంపిణీ చేయాలని ఏకారణం చేతనైన చెయ్యవలిసి వస్తే కారణం యాప్ నందు నమోదుచేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమము నందు డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయ రాజు,జిల్లా పరిషత్ సి.ఇ.ఓ,కె.భీమేస్వరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి, పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు





**- ఉగాది,రంజాన్ సందర్భంగా**

**ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న టి.నర్సాపురం**

**టి.నర్సాపురం,మేజర్‌స్యూస్ :** మండల కేంద్రమైన టి.నరసాపురంలో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పెద్ద ఎత్తున స్థానిక ముస్లింలు స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. సహరి- ఇఫ్తార్ లతో నెల రోజులపాటు ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లింలు నేడు ఈద్-ఉల్-ఫితర్ రోజున ఆధ్యాత్మిక ఉత్సవంలో చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో టీ నర్సాపురం మసీదు ఇస్లాం మత ప్రబోధకులు ముంతాజ్ అన్సారీ, హాఫీజ్ నదీమ్ రంజాన్ పండుగ ప్రత్యేకతను ముస్లింలకు వివరించారు. పేదవాడిఆకలిని గుర్తించి ఫిత్రా,జకాత్‌లతో పేదలకు దానధర్మాలు చేయాల్సిన బాధ్యతను మహమ్మద్ ప్రవక్త(స) ప్రవచనాలను ముస్లింల బాధ్యతలను, ప్రత్యేకించి పరమత సహనాన్ని ఈ సందర్భంగా తమ సందేశంలో ముస్లింలకు గుర్తు చేశారు. నమాజు పూర్తి చేసి పరస్పరం ముస్లిం సోదరులు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ఖబరస్తాన్ చేరుకుని మృతిచెందిన వారు ఆత్మలకు శాంతి కలగాలని, వారిని క్షమించి,వారికి స్వర్గ ప్రాప్తి కలిగించాలని దేవుని వేడుకున్నారు. రంజాన్ సందర్భంగా నూతన వస్త్రాలతో అత్తరు-సెంటు సువాసనలతో ముస్తాబైన ముస్లిం సోదరులు రంజాన్ స్పెషల్ ప్రత్యేక వంటకం సేమియా (ఖీర్ ఖుర్మా) బంధువులతో హిందూ , క్రైస్తవ మిత్రులతో కలిసి విందు ఆరగించారు. ఆదివారం ఉగాది సోమవారం రంజాన్ సందర్భంగా టి నరసాపురంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్ అబ్బాస్, షేక్ షరీఫ్, సామాజిక కార్యకర్త యస్‌డి నాసర్ పాషా, షేక్ అబూబకర్, షేక్ లాలు, సబ్ ఎడిటర్ షేక్ యాసీన్ ఖుషీన్,సయ్యద్ మీర్ సాహెబ్(గులాబీ), ఖాదర్, సయ్యిదు, షేక్ కరీముల్లా, ఉస్మాన్ సాహెబ్, నవాబ్, షమ్మీకపూర్, షేక్ వజీర్, సయ్యద్ అమానుల్లా, అబ్దుల్లా, ఇషా వలి, షేక్ రహీం, ఉమర్, హేర్షద్ బాబు, హుమాయున్, అమీర్ జానీ, బాబి, మౌలానా, బహుదూర్, తదితరులు పాల్గొన్నారు.

# గుండుగొలను అభివృద్ధికి కృషి చేసిన పంచాయతీ కార్యదర్శి మురలీకృష్ణ



**భీమడోలు,మేజర్‌స్యూస్ :** రాజకీయాలకు అతీతంగా గుండుగొలను గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి వి.మురళీకృష్ణ సేవలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యాలయంలో సోమవారం ఆయనను అభినందిస్తూ,సేవలను కొనియాడుతూ గ్రామస్తులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మురళీకృష్ణ హయాంలో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ కాలనీగా ఏర్పడిన గుండుగొలను కాలనీ అభివృద్ధికి, అవసరమైన సౌకర్యాలు కల్పనకు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. గతంలో గ్రామస్తులకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ఏర్పాటుచేసి,ఆ తరువాత నిబంధనల మేరకు దాని నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీకి అప్పగించవలసిన నాందీ ఫౌండేషన్ అప్పగించకపోవడంతో దానిని స్వాధీన పరుచుకుని, గ్రామస్తులకు శుద్ధి చేసిన తాగునీటిని అందజేస్తూ పంచాయితీకి అదనపు ఆదాయం వనరుగా మార్చిన మురళీకృష్ణ చొరవ ఆదర్శప్రాయం అన్నారు. ఇదే క్రమంలో గ్రామాన్ని పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు మురుగునీటి పారుదల వ్యవస్థను క్రమబద్ధీకరించుట, రక్షిత నీటి పథకాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ మాజీ అధ్యక్షులు వగ్వాల భాస్కర్,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# పారిజాత గిరిపై వర్మ మూవీస్ నూతన చిత్రం ఆరంభం

**- అతిథిగా విచ్చేసిన జెడ్ పిటిసి పోల్నాటి బాబ్జి**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌స్యూస్ :** శ్రీ వర్మ మూవీ క్రియేషన్స్ ప్రొడక్షన్.నెంబర్. 2..నూతన చిత్రం పూజా కార్యక్రమం సోమవారం జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి పై జరిగింది.ఉదయం 10.10 గంటలకు ముఖ్య అతిథి పోల్నాటి బాబ్జి జ్యోతి ప్రజ్వలన చేసి అనన్య చిత్రం మాదిరిగా నే నూతన సినిమా విజవంతం కావాలనిశుభాకాంక్షలు తెలిపారు. బీ.ప్రసాద్ రాజు స్వాగతం పలికి కొత్త సినిమా విశేషాలు తెలియజేశారు.కొద్ది రోజుల్లో షూటింగ్ మొదలుపెట్టనున్నామన్నారు.కొత్త పాత కలియికతో హారర్, కామెడీ నేపథ్యంలో ఈ సి నిమా ఉంటుందని తెలిపారు.డెల్టా ప్రాంతంకు చెందిన ప్రముఖులు నాగిరెడ్డి సత్యనారాయణ, నంగిన పాండు రంగారావు అతిథులుగా హాజరైఈ సినిమా విజయ వంతం కావాలని కోరారు. వైసీపీ నాయకులు నేత్రు గణేష్ యాదవ్,అనిల్ పాల్గొన్నారు.పిఆర్‌ఓ కెఎస్ శంకర రావు కార్యక్రమం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం ఏరియాలోనే నిర్మాణం జరుగుతుందని వివరించారు.అసిస్టెంట్ డైరెక్టర్ వాసు స్వాగతం పలికారు. పలువురు కొత్తపాత నటీనటులు తమఆకాంక్షలు అనుభవాలు తెలిపారు. విశాఖపట్నం,విజయవాడ,రాజమండ్రి,పోలవరం పాలకొల్లు, ఏలూరు తదితర ప్రాంతాల నుంచి పలువురు ఔత్సాహక నటి నటులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సిఏ రాజ్ కుమార్, ఎడిటింగ్ నందమూరి హరి,డిపిఓ అలీ మిగతా వారి పేర్లు త్వరలో ప్రకటించనున్నట్టుడైరెక్టర్ తెలిపారు.

## అంతిమయాత్రకు ఆర్థిక సహాయం అందించిన అంబుల వైష్ణవి



**ముదినేపల్లి,మేజర్ స్యూస్ :** మదినేపల్లి మండలంలోని విశ్వనాద్రి పాలెం గ్రామంలో 30 సంవత్సరాల వయసు గలిగిన పెయ్యల దుర్గారావు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,ఆమె తండ్రి మనోజ్ పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. రోజువారి కూలిపనులు చేస్తూ జీవిస్తున్న దుర్గారావుకి గత కొద్ది కాలంగా లివర్ పాడై అనారోగ్య సమస్యతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలిసి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఆమె తండ్రి మనోజ్ తెలుసుకొని వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పెయ్యల దుర్గారావు వివాహం జరిగినా అనివార్య కారణాల వల్ల విడిపోయి తండ్రిని చూసుకొంటూ జీవిస్తున్నాడని గ్రామస్తులు చెప్పగా మానవత్వంతో రూ.5వేలు అంతిమఖర్చులకి ఇచ్చారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్దించారు.

## పశుసంవర్ధక శాఖ ఆఫీసర్స్ అధ్యక్షులుగా డాక్టర్ సాయి రమేష్



**భీమడోలు,మేజర్ స్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పశు సంవర్ధక శాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా భీమడోలు ఎ.వి.హెచ్.గా పనిచేస్తున్న డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ ఎన్నికయ్యారు. పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు గోవిందరాజులు ఆధ్వర్యంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎల్ అనిత పర్యవేక్షణలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సహాయ సంచాలకులు డాక్టర్ రూపకళ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. దీనిలో అధ్యక్షులుగా డాక్టర్ సాయి రమేష్‌తో పాటు ఎవిహెచ్ లుగా పనిచేస్తున్న డాక్టర్ పిఎన్ విఎస్ దొర (జంగారెడ్డిగూడెం) ఉపాధ్యక్షులుగా, డాక్టర్ ఎ. వెంకటరెడ్డి(భీమవరం) కోశాధికారిగా, డాక్టర్ ప్రమీల రాణి, సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారని అసోసియేషన్ నూతన అధ్యక్షులు డాక్టర్ ఇకుర్తి సాయి రమేష్ తెలిపారు.

## మార్టేరులో రంజాన్ ఈద్ ముబారక్



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మార్టేరులో జామియా నూర్ మసీద్ నందు ముస్లింలు గురువైన అబ్దుల్లా ఆధ్వర్యంలో ఈదుల్ ఫితర్ నమాజ్ చదవడం జరిగింది. ఈ నమాజులో ముస్లింలందరూ ఎంతో సంతోషంగా పాల్గొనడం జరిగింది. ముస్లిం సోదరులు అందరూ విశ్వ మానవాళి అంతా సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ముస్లిం సోదర భావంతో మెలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది ఈ రంజాన్ సందర్భంగా జామియా నూర్ మసీద్ నందు పోగొట్టు తాత సాహెబ్ అండ్ సన్స్ మసీద్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్లా సుభాని ముస్లిం సోదరులందరికీ రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామియా నూర్ మసీద్ వైస్ ప్రెసిడెంట్ గౌస్ మొహుద్దీన్ సెక్రటరీ బాబ్జి ట్రెజరీ ఎండి ముక్తార్ సహకార దర్శి షేక్ రెహమాన్ గౌరి సభ్యులు షేక్ లాల్ సాహెబ్ ఎండి జాంగిర్ షేక్ మహమ్మద్ అలీ జిలాని షేక్ అబ్బాస్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.